1St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 275 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 275 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 18 September 2025 PAGES : 8 PRICE : 3/-

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 17)

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ పురోగతిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడారు. "సరైన సమయంలో సరైన నాయకుడు.. ప్రధాని మోదీ. 75వ జన్మదినం జరుపుకొంటున్న మోదీకి శుభాకాంక్షలు. ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు. వాజ్‌పేయి హయంలోనే టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయి. మౌలిక సదుపాయాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే.. రెండో తరం సంస్కరణలు నేను తీసుకువచ్చాను.

ఐటీ రంగంలో భారత్ చాలా బలంగా ఉంది. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోంది. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే విధంగా యువత తయారు కావాలి. ఏ దేశంలో చూసినా భారతీయులు అధిక తలసరి ఆదాయం కలిగి ఉన్నారు. నాలెడ్జ్ అకానమీ వల్లే ఇదంతా సాధ్యమైంది. సంపద సృష్టి కోసం మంచి ప్రభుత్వ విధానాలు ఉండాలి. భారత్‌ను అగ్రస్థానంలో నిలపడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. 2047 నాటికి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. మహిళల భద్రత విషయంలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్టు ఇటీవల సర్వేలో తేలింది. విశాఖలో అద్భుత వాతావరణం ఉంది.. సముద్రం, అందమైన కొండలు ఉన్నాయి. అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందింది" అని చంద్రబాబు తెలిపారు. ఈ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.




# మధ్యతరగతికి ఉపశమనం కల్పించేలా జీఎస్టీ సంస్కరణలు

## నిర్మలా సీతారామన్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు."ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో -మిగతా 2లో




# సరైన సమయంలో సరైన నాయకుడు.. మోదీకి చంద్రబాబు బర్త్‌డే విషెస్




# ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు వివరించారు. "భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ -మిగతా 2లో




# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ విశ్వవిజేతగా ఎదుగుతోంది పవన్‌కల్యాణ్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

అచంచలమైన క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగారని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రధాని పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. మన సంస్కృతి, వారసత్వం పట్ల ప్రతి పౌరుడు గర్వపడేలా మోదీ ప్రేరేపించారని, ఆత్మనిర్భర్ భారత్ కోసం అవిశ్రాంత కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ విశ్వవిజేతగా ఎదుగుతోందన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలనే మోదీ సంకల్పం చాలా గొప్పదని దానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో దేశాన్ని నిరంతరం నడిపేందుకు మరింత అచంచలమైన శక్తి ఆయనకు ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్త చదివారా: సరైన సమయంలో సరైన నాయకుడు.. మోదీకి చంద్రబాబు బర్త్‌డే విషెస్.



# వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 17)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. భద్రతా చర్యలపై.. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్పీకర్ మీడియాతో మాట్లాడారు."ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో అవకాశం. అయ్యన్నపాత్రుడుగా నాకు గౌరవం ఇవ్వాలని అడగట్లేదు. సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైకాపా ఎమ్మెల్యేలకు ఉంది. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదు" అని స్పీకర్ అన్నారు.



# అమరావతి రాజధాని 'అసైన్డ్' రైతులకు ఊరట

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు -మిగతా 2లో

# ప్రజలంతా సంతోషంగా ఉంటే.. వైకాపాకు కడుపు మంట

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 17)

రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కానీ, వైకాపాకు మాత్రం కడుపుమంటగా ఉందని విమర్శించారు. అసత్యాలను ప్రచారం చేయడమే ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయ లబ్ధి కోసం యత్నిస్తోందన్నారు. పేర్ని నాని దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు.




# ఏపీ రెరా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శివారెడ్డి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 17)

ఏపీ స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ (రెరా) ఛైర్మన్‌గా ఎ.శివారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని రెరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివారెడ్డితో జస్టిస్ గంగారం ప్రమాణం చేయించారు. రెరా సభ్యులుగా నియమితులైన మంత్రిరావు వెంకటరత్నం, దామచర్ల శ్రీనివాసరావు, మేరువ వెంకటేశ్వర్లు, జజ్జవరపు కులదీప్‌లతో ఛైర్మన్ శివారెడ్డి ప్రమాణం చేయించారు. ఛైర్మన్, రెరా సభ్యులను పలువురు సత్కరించారు. రెగ్యులేటరీ అథారిటీకి పూర్తి బోర్డు నియామకం జరిగిందని, భవన నిర్మాణ రంగానికి సంబంధించి కేవలం పర్యవేక్షణ ఒక్కటే కాకుండా ఈ రంగం అభివృద్ధికి పనిచేస్తామని శివారెడ్డి తెలిపారు. త్వరలో మొత్తం సభ్యులందరితో చర్చించి సమగ్ర కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

# చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ' ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

"చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**పాక్ నకిలీ జట్టు.. వచ్చింది ఆడేందుకు కాదు..చొరబడేందుకు!**

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# సరైన సమయంలో సరైన నాయకుడు.. మోదీకి చంద్రబాబు బర్త్‌డే విషెస్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 17)

ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. నిబద్ధత, దృఢ సంకల్పంతో దేశాన్ని ఆయన నడిపిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' ఆయన చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణ అని పేర్కొన్నారు. ప్రజలు, దేశ శ్రేయస్సు పట్ల మోదీకి ఉన్న నిబద్ధత ఎంతోమంది జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. ఆరోగ్యం, అపరిమిత శక్తితో దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి

పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్మాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం" అని లోకేశ్ వివరించారు.

# మధ్యతరగతికి ఉపశమనం కల్పించేలా జీఎస్టీ సంస్కరణలు

తీసుకొచ్చిందే జీఎస్టీ. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం.

ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరింది." అని నిర్మలా సీతారామన్ వివరించారు.

# అమరావతి రాజధాని 'అసైన్డ్' రైతులకు ఊరట

అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడుపోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్రబాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

# 20న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు సినీ సంగీత విభావరి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)



నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకల బ్రోచర్ ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు తెలుగు సినిమా కళామతల్లికి రెండు కళ్ళలాంటి వారిని అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు, ఘంటసాల మాస్టర్ సారథ్యంలో వచ్చిన అనేక పాటలు నేటికీ ఆపాతం మధురాలగా మిగిలిపోయాయి అని అన్నారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఒంగోలు సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో సాయంత్రం 20వ తేది శనివారం సాయంత్రం 6 గంటల నుంచి అక్కినేని నాగేశ్వరరావు నటించిన సినిమాలలో నుంచి మధుర గీతాలతో ప్రముఖ గాయని గాయకులతో సినీ సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్స్ పాడుతా తీయగా విన్నర్ "అజిత్ రామ్" ను అక్కినేని నాగేశ్వరరావు అవార్డుతో సత్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యాఖ్యానంతో సాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ గాయనీ గాయకులు బాలరాజు (నరసరావుపేట), విజయ్ పూర్ణిమ (ఒంగోలు), శివలీల (విజయవాడ), అజిత్ రామ్ (నెల్లూరు) పాల్గొంటారని తెలిపారు. కావున అక్కినేని అభిమానులు, పాతపాటల ప్రియులు పాల్గొని సంగీత విభావరిని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో అక్కినేని కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సింగరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విశ్వకర్మ అంటే సృష్టికర్త

## ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు, నిర్మ మహేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, పొదిలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 17)

మర్రిపూడి మండలంలోని సన్నమూరు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సోదరీ, సోదరమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు, పొదిలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, నిర్మ మహేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్వకర్మ అంటే సృష్టికర్త అని అర్థం అన్నారు, విశ్వకర్మ దైవిక వాస్తు శిల్పి, ఇంజనీర్, విశ్వాన్ని సృష్టించాడని పురాణాలు వివరిస్తున్నాయన్నారు. విశ్వబ్రాహ్మణులు (విశ్వకర్మలు) దేవతల ఆయుధాలను రూపొందించినట్లు దేవతల చేత గౌరవించబడినట్లు పురాణాలు చెబుతున్నాయని నాగేశ్వరరావు వివరించారు. సన్నమూరు గ్రామ పురవీధుల్లో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈదుముడి వీరబ్రహ్మం, ఈదుముడి గోవిందయ్యచారి, ఈదుముడి వీరబ్రహ్మం (గంగపాలెం), నిమ్మల కనక రత్నాచారి, చోడ వెంకటేశ్వర్లు, శ్రీను, చిన్న శ్రీను, దత్తాత్రేయ, పాటి బాలయ్య, ఈదుముడి గురుబ్రహ్మం, ఈదుముడి నరేంద్ర, గట్టుపల్లి సుబ్బరామయ్య, సన్నమూరు సుబ్బారావు, పోలేపల్లి శివరామాచారి, నీలోజి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.








# రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మందులు పంపిణి చేసారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ ఔషధ తయారీ సంస్థ 'లీ ఫార్మా' వారి సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ లో గల రాజేశ్వరి వృద్ధాశ్రమంలో మోదీ గారి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వృద్ధులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐస్ క్రీం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శామ్యూల్ జార్జికి ఘన నివాళి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)



స్వర్గీయ డాక్టర్ సామ్యూల్ జార్జి 19 వ వర్ధంతి ,జార్జి స్మృతి-2025 ని పురస్కరించుకొని మార్కాపురం లోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ లోనీ జార్జి సమాధి వద్ద సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. తీవ్ర అస్వస్థతతో హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ , ఎస్ జి ఐ టి చైర్మన్ జ్యోతి బాయ్ జార్జి కి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు తమ టెలిఫోనిక్ సందేశంలో మాట్లాడుతూ అనారోగ్య కారణాన్ని బట్టి వ్యక్తిగతంగా జార్జి స్మృతి లో పాల్గొనలేక పోతున్నానని వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి విద్యను చేరువ చేసిన గొప్ప విద్యా ప్రదాత శామ్యూల్ జార్జి అన్నారు.జార్జి ఆశయ సాధనలో వెనక్కి తగ్గ మనీ,జార్జి విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అన్నారు.ఈ క్రమంలోనే జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ గ్రేడ్ , అటానమస్ గుర్తింపు రావడం , వ్యవస్థాపకుల ఆశీర్వాదంతో ఈ సంవత్సరము మంచి అడ్మిషన్లు రావడం సంతోషంగా ఉందని, జార్జి విద్యాసంస్థల పై ఈ ప్రాంత ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజున విద్యార్థులకు ఉపయుక్తమైన జార్జి స్మారక ఉపన్యాసాన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాసం వ్యక్తులు డాక్టర్ కాళహస్తి గారి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. . ఈ సందర్భంగా కళాశాలలోనీ శామ్యూల్ జార్జి కాంస్య విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కాళహస్తి గారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జార్జి స్మారకోపన్యాసం లో వారు మాట్లాడుతూ మిమ్మల్ని మీరు ఏ విధంగా తీర్చిదిద్దు కోవాలను కుంటున్నారో ఆ విధంగానే ఎదుగుతారని, బలహీనులుగా భావిస్తే బలహీనులుగానే మిగులుతారు అని బలవంతులని భావించుకుంటే బలవంతులే అవుతారన్నారు. అంతేకాకుండా సాహసి కాని వాడు జీవన సమరానికి పనికి రారని, మనం కార్యోన్ముఖులమైతే మనలో అఖండ శక్తి ఉత్పన్నమవుతుంది ఆ శక్తి మనలో సింహబలాన్ని కలగజేస్తుందని తెలియజేశారు కాబట్టి లేవండి ,మేల్కొనండి ,లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎస్‌జీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు ఈశ్వరరావు, డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ డేనియల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ప్రసన్నకుమార్, వివిధ విభాగాధిపతులు, జార్జి విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.









# ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

## బీజేపీ డాక్టర్స్ సెల్, క్విస్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువత, బీజేపీ కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడి 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడి పుట్టినరోజు సందర్భంగా జరుగుతున్న సేవా పక్షోత్సావాలు భాగంగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్స్ సెల్స్ కన్వీనర్ నర్సింగరావు, క్విస్ విద్యాసంస్థలు, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా 75 మంది విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు, మోడీ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి మోడీ లాంటి నాయకుడు దొరకడం మనందరి అదృష్టం అని అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యంతో ప్రధాని మోడీ ముందుకు వెళ్తున్నారని, ఆయనకు మనందం సహకరించి భారతదేశాన్ని ప్రపంచంలో గొప్ప దేశంగా చూడాలని అన్నారు. అనంతరం మాట్లాడిన మరో ముఖ్య అతిథి బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు మోడి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, రాబోయే తరాలకి గొప్ప అవకాశాలు కల్పించి ఆర్థిక స్థితిని పెంపొందించే విధంగా, ప్రపంచంలో భారతదేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దాలనే ఆయన ప్రయత్నంలో మనం అందరం భాగస్వాములం అవుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని కళాశాల సెక్రటరీ సివి రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ మాకినేని అమరసింహం, యువమోర్చ అధ్యక్షుడు పువ్వాడ దామోదర్, రాయపాటి అజయ్, ఆశారావు, విజయరావు, జె.రమాదేవి, యోగయ్య యాదవ్, శివాజీ యాదవ్, గరికపాటి వంశీకృష్ణ, నాయక్, రాజేశ్ వర్మ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



# లా పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్

### సెల్ ఫోన్లు అందించి మరీ కాపీలను ప్రోత్సహిస్తున్న మార్కాపురం ఐడియల్ కాలేజీ యాజమాన్యం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)**

మార్కాపురం పట్టణం నందు ఐడియల్ డిగ్రీ కాలేజీలో మంగళవారం నుంచి ప్రారంభమైన లా సెమిస్టర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నరు. పెద్దారవీడు మండలం దేవరాజుగట్టులో ఉన్న ఎన్ఎస్ లా కాలేజీ విద్యార్థులు మార్కాపురం పట్టణంలోని ఐడియల్ డిగ్రీ కాలేజీలో (తరువాయి 4లో...)

# మంచి జర్నలిస్ట్ వలీ సాహెబ్

### డాక్టర్ నుండి... ప్రజా నాయకుడు
### 'వలీసాహెబ్' సేవలు చిరస్మరణీయం
### సంతాపసభలో వక్తలు
### పెద్ద ఎత్తున హాజరైన ప్రజాశక్తి సిబ్బంది, సిపిఎం, సిపిఐ, ఇతర ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు, అభిమానులు







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టంబర్ 17)**

మంచి జర్నలిస్ట్ వలీ సాహెబ్....యర్రగొండపాలెం ప్రాంతంలో ప్రజాశక్తి విలేకరిగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన డాక్టర్ షేక్ వలీసాహెబ్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ప్రజాశక్తి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో డాక్టర్ 'వలీసాహెబ్' సంతాప సభ బుధవారం జరిగింది. ఈ సభకు ప్రజాశక్తి బ్యూరో ఎస్ వి బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వలిసాహెబ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ముందుగా వలీసాహెబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన వలీసాహెచ్ మరణం ఈ ప్రాంత ప్రజలకు, ప్రజాశక్తి పత్రికకు తీరని లోటన్నారు. ప్రజాశక్తిలో వలీ సాహెబ్ వ్రాసిన కథనాలన్నీ ప్రజాకోణంలో ఉంటాయన్నారు. సామాన్యులు, కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా ఉన్నారన్నారు. వలీసాహెబ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాశక్తి వేదిక ద్వారా శ్రమించారన్నారు. ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు కూడా నడిపిన వ్యక్తి వలీసాహెబ్ అన్నారు. జర్నలిస్టుగా రాణిస్తూనే సిపిఎం, ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో వలీసాహెబ్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజాశక్తి బ్యూరో ఎస్ వి బ్రహ్మం మాట్లాడుతూ వలీసాహెబ్ అకాల మరణం కలిచివేసిందన్నారు. ఎవరైనా సమస్యల పై వస్తే ఆ సమస్య తనదిగా భావించే వ్యక్తి వలీసాహెబ్ అన్నారు. ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు నిద్రపోరన్నారు. ప్రజా ప్రతినిధులు ఉన్నా సమస్య ఉంటే ముందుగా ఇక్కడి ప్రజలు వచ్చేది డాక్టర్ వలీసాహెబ్ వద్దకేనన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య మాట్లాడుతూ ప్రజాశక్తి విలేకరిగా వలీసాహెబ్ నూటికి నూరు శాతం న్యాయం చేశారన్నారు. కుమార్తె పెళ్లి రోజు కూడా ప్రజా సమస్యల పై పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నడిరన్నారు. పేదలకు అండగా నిలిచారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వారికి నేనున్నానంటూ ఈ ప్రాంతంలో భరోసా కల్పించారన్నారు. ప్రజా సమస్యల్లో ముందుంటున్న వలీసాహెబ్పై పోలీస్ కేసులు కూడా న మోదు అయిన సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరిస్తూ, ప్రజాశక్తి పత్రికను యర్రగొండపాలెంలో తిరుగులేని శక్తిగా తయారు చేసిన వలీసాహెబ్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంతంలో ఎందరో విలేకరులకు వలీసాహెబ్ గురువులా నిలిచిపోయారని కొనియాడారు. వలీసాహెబ్ కుటుంబానికి ఎప్పటికీ తామంతా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో షణ్ముఖ వెలుగ దిన పత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు తనకు వ్యక్తిగతంగా ఉన్న పెద్ద అండ పోయిందన్నారు. తాను 25 ఏళ్ళక్రితం ప్రజాశక్తిలో పని చేస్తున్నప్పటి నుంచి తనకి వ్యక్తిగతంగా వలీసాహెబ్‌తో మంచి అనుబంధం ఉందన్నారు. ప్రజాశక్తి నుంచి తాను బయటకు వచ్చినా ఆ సంస్థతో ముఖ్యంగా వలీసాహెబ్‌తో తనకున్న అనుబంధం విడదీయలేనిదన్నారు. మూడేళ్ళ క్రితం తన తండ్రిని కోల్పోయినపుడు ఎంత బాధను అనుభవించానో నేడు నాకు కుడి భుజంలా ఉండే వలీసాబ్ లేకపోవడం నాకు వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. వారి కుటుంబానికి ఆ భగవంతులు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య, సిఐటియ జిల్లా కార్యదర్శి డికెఎం రఫి, ఎపి రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, సిపిఎం యర్రగొండపాలెం మండల కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం నాయకులు షేక్ అమీర్ బాష, దళిత నాయకుడు మెడబలికి అచ్యుతరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదెళ్ల నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు నంద్యాల పార్థసారధి, కె నరసింహారావు, (తరువాయి 4లో...)

# సూర్యలంక బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టంబర్ 17)**

బాపట్లలోని ఆహ్లాదకరమైన సూర్యలంక బీచ్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు బీచ్ ఫెస్టివల్ ను అద్భుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృంధం అధికారులను ఆదేశించింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యం ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ తో కూడిన మంత్రుల బృందం సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై సంబందిత శాఖల అధికారులతో సమావేశమై సమగ్రంగా చర్చించి పలు ఆదేశాలను జారీచేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల అనుసంధానంగా నిర్వహించబడుతున్న నేపద్యంలో ఈ వేడుకలను ఎంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఫెస్టివల్ నిర్వహణ ద్వారా సూర్యలంక బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మంచి గుర్తింపు వచ్చేలా పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పర్యాటకులు మరియు సందర్శకులకు ఆహ్లదం కలిగించే విధంగా క్రీడలు, క్రీడా సదుపాయాలు మరియు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షో మరియు సాంస్కృతిక కార్యక లాపాలు నిర్వహణకు తగు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. సాంప్రదాయ మరియు ఆధునిక సాంస్కృ తిక కార్యక్రమాలు, బీచ్ క్రీడలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు, స్థానిక వంటకాలతో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగ్గట్టుగా పటిష్టంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. (తరువాయి 4లో...)

# ఆస్పత్రిలో అడ్డగోలు దందా

### ల్యాబ్ ల నుంచే తప్పుడు నివేదికలు
### వాటిని చూపి రోగులకు బెదిరింపులు
### బయట పరీక్షించడంతో వాస్తవాలు వెల్లడి
### జాయ్ ఆస్పత్రిల్లో ప్లేట్ లెట్ల దందా







**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టంబర్ 17)**

ఒంగోలులోని ఓ ప్రముఖ వైద్యశాల జాయ్ ఆసుపత్రిలో అడ్డగోలు దందా సాగుతోంది. తప్పుడు ల్యాబ్ నివేదికలతో రోగులను భయభ్రాంతులకు గురిచేసి సొమ్ము చేసుకుంటున్నారు. దీని పై అనుమానం వచ్చి బయట వైద్యపరీక్షలు నిర్వహించడంతో తప్పుడు నివేదికల భాగోతం బయటపడింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలుకు చెందిన ఓ విద్యార్థిని ఇటీవల జ్వరంతో జాయ్ వైద్యశాలకు వచ్చింది. వివిధ పరీక్షల అనంతరం ఆమెకు మందులు ఇచ్చారు. తిరిగి ఆ విద్యార్థిని హాస్టల్ చేర్చడం కోసం ఆ విద్యార్థిని తండ్రి మరోమారు వైద్యశాలకు తీసుకొచ్చారు. దీంతో వైద్యురాలు తిరిగి రక్తపరీక్ష సూచించారు. అక్కడ రక్తపరీక్ష చేయించగా, ప్లేట్లెట్ కౌంట్ తక్కవగా వచ్చింది. పాప హుషారుగా ఉన్నా ప్లేట్లెట్లు తగ్గడం పై విద్యార్థి తండ్రికి అనుమానం వచ్చింది. పాపకు మరోచోట రక్తపరీక్ష చేయించగా రక్తకణాలు సక్రమంగానే ఉన్నట్లు నివేదిక వచ్చింది. దీంతో ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన ప్రశ్నించారు. ఇలా తప్పుడు నివేదికలు ఎలా ఇస్తారని ప్రశ్నించడంతో ముందుగా వారు సమర్థించుకొనే ప్రయత్నం చేశారు. బయట ల్యాబ్లో పరీక్ష నివేదికలు చూపగా వారు తటపటాయించి, తమ కంప్యూటర్‌లో సాంకేతిక లోపం వచ్చిందని సమాధానం చెప్పారు. తర్వాత వాళ్ల ల్యాబ్ లోనే పరీక్షించగా అన్ని సక్రమంగానే ఉన్నాయని వాళ్ళు వివరించారు. దీంతో ఆగ్రహించిన సదరు విద్యార్థి తండ్రి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడంతో అది వైరల్ అయ్యింది. ఇప్పటికైనా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రయివేటు ఆసుపత్రుల దందా పై దృష్టిసారించి మరొకరికి ఇలా జరగకుండా చూడాలని ఆయన కోరుతున్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి గొట్టిపాటి రవికుమార్
### మహిళల అభ్యున్నతే టిడిపి ధ్యేయం
### చీఫ్ విప్ జీవి ఆంజనేయులు
### మహిళలకు ఆర్థిక భారం తగ్గించే దిశగా కూటమి ప్రభుత్వం
### మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 17)**

రాష్ట్రంలో మహిళా సాదికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అయిన నేపథ్యంలో బుధవారం వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్ లోని గంగినేని కళ్యాణ మండపంలో శివశక్తి లీలా, అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ సిక్స్-సూపర్ హిట్" స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, విశిష్టాధితులుగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని రాజకుమారిలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు రుణాల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 51.75 కోట్ల రూపాయల మెగా చెక్కును, 5 కోట్ల రూపాయల స్త్రీ నిధి చెక్కులను నేతల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆడబిడ్డలను ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకువెళ్లి వాళ్ళ కాళ్లపై వాళ్లు నిలబడి వ్యాపారాలు (తరువాయి 4లో...)





# కనిగిరిలో రోగులకు పండ్లు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 17)

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా కనిగిరిలో బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నర సింహారెడ్డితో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరాల శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్, బిజెపి సీనియర్ నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, తిప్పలూరు శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉమ్మడిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి శ్రీనివాసులు, ముక్కు వెంకటరెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు గంజి మనోజ్,జాజం చిన్న సుబ్బయ్య, ఇండ్ల సత్యం, అంబాల కిషోర్, నవీన్, నరసింహులు, మునగా మాలకొండయ్య, మస్తానయ్య, కొప్పరపు సుబ్బారాయుడు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మానవాళి విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17)

ప్రతి మానవాళి విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశిన నరేంద్ర వర్మ కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, వివిధ విశ్వకర్మ సంఘం నాయకులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఏ యుగంలోనైనా విశ్వకర్మ వారి కృషి నుండి దేశం ముందుకు వెళుతుందని, రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ కుల వృత్తుల వారి అభివృద్ధికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనే పథకాన్ని తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో అమలు చేస్తూ విశ్వకర్మ కుల వృత్తులు చేసే వారికి బ్యాంకు రుణాలు అందజేసి, వారి అభివృద్ధికి సహాయ , సహకారాలు అందజేస్తామని, ఈ అవకాశాన్ని విశ్వకర్మ కుల వృత్తుల వారు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, విశ్వకర్మ సంఘ సభ్యులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విశ్వకర్మ కులస్తులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా, వారి అభివృద్ధికి సహాయపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రేపల్లె సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి బి శివ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, విశ్వకర్మ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి జర్నలిస్ట్ వలీ సాహెబ్

సయ్యద్ షాబీర్ భాష (సర్దార్), యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ బాజి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, ప్రజాశక్తి జిల్లా సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఏ బ్రహ్మయ్య, ప్రజాశక్తి డివిజన్ కో ఆర్డినేటర్లు అల్లు వీరారెడ్డి, బత్తుల పూర్ణచంద్రరావు, ప్రజాశక్తి విలేకరులు వెన్నా శ్రీనివాసరెడ్డి, కె చంద్రశేఖరరెడ్డి, షేక్ అస్లాంబాష, కృష్ణయ్య, వలీ సాహెబ్ మిత్రుడు రసూల్ ఖాన్, ఇతర ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు వలీసాహెబ్‌తో గడిపిన రోజులను, ఆయనతో ఉన్న పరిచయాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.







# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం














చేసుకొని ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఉచిత బస్సు పథకం ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో సక్సెస్ అయిన విధంగా ఏ రాష్ట్రంలో లేదని స్పష్టం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం ఎలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు కృషి ఎనలేనిదన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని మహిళలకు మరింత సౌకర్యంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 3 వేల ఎలక్ట్రికల్ బస్సులను సిద్ధం చేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఏడాది కాలంలో 23 వేల ఉద్యోగాలు నిరుద్యోగులు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి దిశగా పయనిస్తా ఉంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు విషం చిమ్మటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని వైసిపి చేస్తున్న ప్రచారం అవాస్తమన్నారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2014-19 లో చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ని అప్పజెప్పిపోతే అసమర్థ వైసిపి పాలనలో 9 సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజలను దోచుకుని అరాచక పాలనతో రాష్ట్ర అభివృద్ధిని 20 ఏళ్లకు వెనక్కి నెట్టారని అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం హక్కు కల్పించాలని, ఆయన స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత సాధించేలా స్త్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఆర్థికవేత్త కావాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమని, వెలుగు సంఘాల ద్వారా మహిళా సంఘాలను ఏర్పాటుచేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా వినుకొండ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల మంది మహిళలు వినియోగించుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నెలకు రూ.2500 కోట్లు ఖర్చు చేసి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి, గుట్కామయం చేయడమే కాక మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయన్నారు. ఏడాదిన్నర కూటమిపాలనలో రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడమే కాక మహిళా అభివృద్ధికి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నారు అన్నారు. సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్ళుగా భావిస్తారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. పథకాల అసాధ్యమని ప్రతిపక్షాలు హేళన చేసిన అవన్నీ అమలు చేయడంతో నేడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అయ్యాయని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పి -4 ద్వారా శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ లీలావతి ఆధ్వర్యంలో 100 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. వినుకొండకు శాశ్వతంగా తలనీటి సమస్యను పరిష్కరించడంతోపాటు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, ఘాట్ రోడ్డు, ఎన్ఎస్పి స్థలంలో టిటిడి కళ్యాణ మండపం, షాపింగ్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ, శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి లు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం మహిళల్లో ఆదాయం గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి మహిళకు 1500 నుండి 3000 వరకు ఆదాయం అవుతుందని అందుకు మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని మహిళలు గౌరవంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. తొలిత నరసరావుపేట రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద నుండి మహిళలు ర్యాలీ నిర్వహించారు. సభ వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మహిళా కమిషన్ చైర్మన్ శైలజ ప్రారంభించగా, మంత్రి గొట్టిపాటి రవి బీపీ చెక్ చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు 70 రకాల పరీక్షలు నిర్వహించారు. సభా ప్రాంగణంలో 15 మంది గర్భవతులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు - లీలావతి దంపతులు సీమంతాలు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకుడు యాలగడ్డ లెనిన్ కుమార్ ఏర్పాటుచేసిన కేకును నేతలు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు మేడం రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో సందర్శకులు ఈ బీచ్ ఫెస్టివల్ కు హాజరయ్యే అవకాశం ఉన్నందున శాంతి భద్రతల విషయం పై ప్రత్యేక శ్రద్ధచూపాల్సి ఉందన్నారు. ఈ నెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌ను సందర్శించనున్నారని, ఈ సందర్భంగా రూ.97 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అందుకు తగ్గట్టుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ బీచ్ ఫెస్టివల్ కు విస్తృత ప్రచారన్న కల్పించే విధంగా బాపట్ల జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాదులో కూడా అవుడోర్ పబ్లిసిటీకై విస్తృత ఏర్పాట్లు చేయాలని, సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మూడు రోజుల ఈ బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. అన్ని వయస్సుల వారికి అనుకూలంగా వినోదం, సాంస్కృతిక సంపదను అందించేలా ఈ ఉత్సవం రూపకల్పన చేసినట్టు చెప్పారు. ఫెస్టివల్ జరిగే ప్రాంతాలను, రహదారులను, వేదికలను సుందరంగా తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి పనులతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సూర్యలంక జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖలతో పాటు సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# లా పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్

పరీక్షలు రాస్తున్నారు. ఐడియల్ డిగ్రీ కళాశాల యాజమాన్యం కింద తలుపులు మూసేసి ఎవ్వరినీ రానివ్వకుండా విద్యార్థులకు సెల్ ఫోన్లు అందించి మరీ కాపీలు రాయించటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఒక్కో విద్యార్థి వద్ద నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఐడియల్ కాలేజీ వాళ్ళు వసూలు చేసినట్లు పట్టణంలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇంత పబ్లిక్‌గా కాపీలు రాస్తున్న అటు




విద్యాశాఖ అధికారులు గానీ, యూనివర్సిటీ ఉన్నతాధికారులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చూచిరాతలను అరికట్టాలని విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు.

# కలెక్టర్ పి రాజాబాబు కి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

ఇటీవల ప్రకాశం జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన పి రాజా బాబుకి కలెక్టర్ చాంబర్ నందు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాచర్ల వెంకట్రావుతో కలిసి పాల్గొని ఒంగోలు టిడిపి నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం సమాజంలో బలంగా ఉంటుంది




## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

కుటుంబంలో మహిళా ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం సమాజంలో బలంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తన 75వ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళలు, పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి నిర్వహించనున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఒంగోలు జిజిహెచ్‌లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి జ్యోతి ప్రజల్వన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళ – బలమైన కుటుంబం అనే స్లోగన్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ తన 75వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఏ రోజైతే స్త్రీలు కూడా ఆరోగ్యంగా అభివృద్ధిలో భాగస్వాములు అవుతారో అప్పుడే సమాజంలో ఊహించిన అభివృద్ధి సాధ్యమౌతుందన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలే సమాజానికి పునాదులని, వారి ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని తెలిపారు. ప్రతీ మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా మహిళ తన ఆరోగ్య పరిస్థితిని త్వరగా చెప్పారని, వారి ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఈ కార్యక్రమం ద్వారా మహిళలు మరియు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, గైనకాలజికల్ పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మరియు కంటి పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి 25 లక్షల రూపాయల వరకు ఎన్టిఆర్ వైద్య సేవల ద్వారా వైద్య సేవలను అందించడం జరుగుచున్నదన్నారు. 70 నుండి 80 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నందున గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనేలా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియచేసి మహిళలు వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆసుపత్రులను, పాఠశాలలను తరచూ విజిట్ చేసి ఆయా రంగాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీ శక్తివంతురాలు అయితే ఆ కుటుంబాన్ని బలంగా తీర్చిదిద్దడంతో పాటు సమాజంలో ఆ కుటుంబం బలంగా ఉండేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. మహిళ ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ తన 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో లాంచనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. నేడు ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఖర్చుతో కూడుకున్నదని, ఈ కార్యక్రమం ద్వారా చేపడుతున్న స్క్రీనింగ్ పరీక్షలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందన్న ఉద్దేశ్యంతో మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పై క్షేత్ర స్థాయిలో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించి ప్రతి మహిళా సద్వినియోగమ చేసుకునేలా వైద్య శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఉంటూ విద్యావంతురాలైతే ఆ కుటుంబం ఆరోగ్యవంతంగా, అభివృద్ధి పదంలో ఉంటుందన్న ఉద్దేశ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల విద్య, ఆరోగ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుచున్నదన్నారు. మహిళ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నేడు ప్రారంభించుకున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర్లు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞ ను అందరిచే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర్లు, స్టేట్ నోడల్ అధికారి శ్యామల, జీజీహెచ్ ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, డిసిహెచ్‌ఎస్ డా శ్రీనివాస నాయక్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జీజీహెచ్ వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గానుగపాలెంలో ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తెలియకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని గానుగపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బచ్చల శివప్రసాద్, గాండ్ల కులస్తులందరూ హాజరయ్యి కేక్ కటింగ్ నిర్వహించి, స్వీట్లు పంచుకున్నారు పలువురు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గాండ్ల తెలికుల కులస్తులో పుట్టడం చాలా గర్వంగా ఉందని, మా కులస్తుడైన వ్యక్తి నరేంద్ర మోడీ మూడుసార్లు దేశ ప్రధానిగా ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు, మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ మెంబర్స్ చిట్టెం శెట్టి వెంకటకృష్ణ రావు, శ్రీనివాసులు, బోయిళ్ల రోషన్ బాబు,ఊటుకూరు ప్రసాద్, వరికుంట సురేష్ బాబు వరిగుంట రమేష్ బూదాటి బదిరి నారాయణ, దాసరి సుబ్బయ్య దాసరి సాయి మాడిశెట్టి వీరాస్వామి, మహిళా సంఘం సభ్యులు మాడిశెట్టి ఫణి మాధవి, చిట్టెంశెట్టి హారిక, బత్తిని సత్యవతి చిట్టెం శెట్టి భ్రమరాంబ, గాండ్ల నిర్వాహక కార్యదర్శి సభ్యులు వీరు వీరుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి రెండు

### కంప్యూటర్లు, కౌంటింగ్ మిషన్ బహుకరణ
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆలయ సిబ్బందికి అందజేత




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధునికీకరణలో భాగంగా ఆలయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు యూనియన్ బ్యాంక్ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రెండు నూతన కంప్యూటర్లను మరియు డబ్బులు కౌంటింగ్ చేసే అధునాతన మిషన్ ను మంగళవారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ విరాళాలు, లావాదేవీలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం. యూనియన్ బ్యాంక్ అందించిన కంప్యూటర్లతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. నూతన కంప్యూటర్లను, కౌంటింగ్ మిషన్ అందజేసిన యూనియన్ బ్యాంక్ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. యూనియన్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, దేవస్థానం ఆధునికీకరణలో భాగం కావడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం రవికుమార్, ఏజీఎం శ్రీనివాస్ సీనియర్ మేనేజర్లు సురేష్ రెడ్డి, హరికృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్‌పర్సన్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

జిల్లా కలెక్టర్ పి రాజాబాబును బుధవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారు కలెక్టర్‌తో చర్చించారు. జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు కూడా కలెక్టర్‌ను కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

# జువ్వలేరు, పొదిలి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

మండలంలోని జువ్వలేరు, పొదిలి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంటలో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. మరొక మచ్చల పురుగు గురించి తెలియజేశారు మరుక మచ్చల పురుగు గురించి తెలిపారు. ఈ పురుగు లార్వా ఆకు పూత, కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి. లార్వా పువ్వు పిందె కాయల్లోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచి రంధ్రం వద్ద దీని రొట్టెలు ఉండును ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయ లోపల పెరగడం వల్ల అదుపు చేయడం కష్టం అవుతుంది. దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చడం వల్ల మగ రెక్కల పురుగు ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చు. పురుగులు తిని పక్షులు వాడటానికి వీలుగా టీ ఆకారపు పగల కర్రలు పెట్టడం వల్ల వీటిపై పక్షులు కూర్చొని పొలంలోని పురుగులను తింటాయి. పైరు కళ్ళ దశకు రాకముందే నుండి జాగ్రత్త చర్యలు చేపట్టాలి. పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి 10 రోజులకు ఓసారి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల గురుబ్రహ్మం, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన గొలమారి శ్రీనివాసరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)

మండలంలోని అమ్మవారిపల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా గొలమారి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో గా కూడా పనిచేస్తున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.



# ఈవ్ టీచ(జ)ర్లను జైళ్ళకు పంపండి

## పాకల జడ్పీ హైస్కూల్లోనే నలుగురు కామ గురువులు

## ప్రభుత్వ పాఠశాలల్లో లైంగిక వేధింపుల పై

## జెసితో విచారణ జరిపించండి

## జిల్లా కలెక్టరుకు దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న సైకో టీచర్లను జైళ్ళకు పంపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ రాజా బాబును డిమాండ్ చేశారు. బుధవారం నీలం నాగేంద్ర నూతన కలెక్టరు రాజా బాబును ను కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కీచక టీచర్ల లైంగిక వేధింపులు – పోలీసులు, విద్యాశాఖ అధికారుల వైఖరి గురించి కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా నాగేంద్ర కలెక్టరుతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా తురకపాలెంలో మెడికల్ ఎమర్జెన్సీ బర్నింగ్ ఇష్యూ అయితే, ప్రకాశం జిల్లాలో లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినులకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు చేస్తున్న అన్యాయం బర్నింగ్ ఇష్యూ అన్నారు. ఒక్క విద్యార్థిని లైంగిక వేధింపుకు గురైందని ఫిర్యాదు చేస్తే, విచారణలో ఐదుగురు విద్యార్థినులు తమపై ముగ్గురు టీచర్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని చెప్పారన్నారు. ఊళ్ళపాలెం వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యను కలెక్టర్ తమీం అన్సారియా సస్పెండ్ చేశారన్నారు. చిరుమామిళ్ళ మాధవరావు, ఉలిచి సుబ్బారెడ్డిలు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నిర్ధారణ జరిగి 50 రోజులు దాటినా, వీరిని ఇంకా సస్పెండ్ చెయ్యలేదన్నారు. డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ నుండి ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించిన సింగరాయకొండ ఎస్సై మహేంద్రపై, డీఈఓ కిరణ్ కుమార్ కలెక్టరుకు ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. గోప్యంగా ఉంచాల్సిన బాధిత విద్యార్థినుల పేర్లను ఎస్ఐ మహేంద్ర డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ తో బలవంతంగా రాయించాడన్నారు. ఎస్ఐ మహేంద్ర బాధిత ఆడపిల్ల తల్లిదండ్రులను ఎమోషనల్ గా బెదిరించి, లైంగిక వేధింపుల నేరం జరగనట్టుగా విద్యార్థినులతో తప్పుడు స్టేట్మెంట్లు రాయించాడన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ముగ్గురు టీచర్లలో ఒకరైన ఉలిచి సుబ్బారెడ్డి రిటైర్మెంట్కు దగ్గరలో ఉన్నారని, సుబ్బారెడ్డిని కాపాడేందుకు ఎస్ఐ మహేంద్ర పిల్లి హజరత్తయ్య నిందితుడుగా ఉన్న ఫోక్సో కేసును ఫాల్స్ గా రిఫర్ చేస్తున్నారన్నారు. హజరత్తయ్యతో సహా సుబ్బారెడ్డి, మాధవరావు ల మీద స్టేట్మెంట్ ఇచ్చింది ఒకే విద్యార్థిని కావడంతో, ఆ విద్యార్థిని స్టేట్మెంట్ మార్చేందుకు ఎస్ఐ మహేంద్ర ముగ్గురు టీచర్లతో డీల్ సెట్ తీసుకున్నాడన్నారు. గతంలో కారుమంచి జెడ్పీ హైస్కూల్లో దళిత బాలికను వేధించిన అసలైన నిందితుడు వీరపనేని చెన్నకేశవులు అగ్ర కులస్తుడు కావడంతో, ఆ నేరాన్ని ఒక దళిత టీచర్ సుధాకర్ మీద వేసేందుకు పోలీసులు ప్రయత్నించారన్నారు. సుధాకర్ కుటుంబాన్ని ఎస్సై మహేంద్ర మానసిక క్షోభకు గురి చేశారన్నారు. పోక్సో చట్టం కింద సస్పెండ్ అయిన టీచర్లకు, తిరిగి అదే స్కూల్లో లేదంటే సమీప స్కూళ్లలో రీపోస్టింగ్ ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేయాలన్నారు. తప్పు చేసిన టీచర్లను సమర్థించేందుకు టీచర్ సంఘాలు ముందుకు రాలేదని, టీచర్ సంఘాలపై బురద చల్లటం సిగ్గుచేటు అన్నారు. బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన ఐదుగురు విద్యార్థినుల్లో ఇద్దరు పాకల, ముగ్గురు ఊళ్ళపాలెం స్టూడెంట్స్ అన్నారు. హజరత్తయ్య ఊళ్ళపాలెం జడ్పీ హై స్కూలు సాధారణ బదిలీపై వచ్చిన నెల రోజులు కూడా కాలేదన్నారు. ఈ నెల రోజుల్లోనే ముగ్గురు విద్యార్థినులు హజరత్తయ్య తమను వేధించాడని స్టేట్మెంట్ ఇచ్చారంటే హజరత్తయ్య మనస్తత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవాలన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాలికలతో పోలీసులు సాధారణ వ్యక్తులు లాగే మెలగాలని, అయితే ఎస్ఐ మహేంద్ర బాధితుల్ని భయభ్రాంతుల్ని చేసేందుకు వారిని యూనిఫాంలో విచారించారన్నారు. ఎస్ఐ మహేంద్ర పోక్సో కేసు విచారణలో కొన్ని సాక్షాలు సేకరించలేదన్నారు. జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ముందు ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించలేదన్నారు. విద్యార్థినులను విచారించిన త్రీ మెన్ కమిటీ సభ్యుల వద్ద వీడియో సాక్షాలు ఉండటంతో, క్రమశిక్షణతో చదువుకోవటం లేదని తమను టీచర్లు కొట్టారని, ఆ కోపంతోనే టీచర్లపై అబద్ధం చెప్పామని బాధితులు చెప్పినట్టుగా తెలిసిందన్నారు. ఆటలు ఆడించే హజరతయ్య మీద క్రమశిక్షణతో చదువుకోని విద్యార్థినులకు కోపం ఎందుకో ఎస్సై మహేంద్ర సమాధానం చెప్పాలన్నారు. పాకల జడ్పీ హైస్కూల్లో మ్యాథ్స్ టీచర్ సిద్దు వెంకట నాగ శివప్రసాద్ ట్యాబుల్లో విద్యార్థినులకు అశ్లీల చిత్రాలు చూపించింది నిజమైతే, హజరత్తయ్య, మాధవరావు, సుబ్బారెడ్డిలు లైంగిక వేధింపులకు పాల్పడింది నిజమేనని ఎస్ఐ గుర్తించాలన్నారు. అశ్లీల చిత్రాలు చూపించిన మ్యాథ్స్ టీచర్ ప్రసాద్ పై ఎస్సై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నా చేయలేదన్నారు. కంప్లైంట్ ఇచ్చేందుకు డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వరే రానవసరం లేదని, ఫోక్సో యాక్ట్ సెక్షన్ 19 కింద ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చన్నారు. అనంతరం కలెక్టర్ రాజా బాబు మాట్లాడుతూ డీఈఓ నుంచి వివరాలు తెప్పించుకుంటానని, ఫోక్సో నేరాలపై సమీక్ష నిర్వహిస్తామని, నేను కూడా చెప్తాను, మీరు ఒకసారి ఎస్పీని కలవండని చెప్పారు. కలెక్టర్ రాజా బాబును కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, పిల్లి మాల్యాద్రి, విసికే పార్టీ అధ్యక్షులు మిడసల ఆదినారాయణ, కసుకుర్తి ఆగమన రాజు, కాకుమాను రవి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన దేవళ్ళ భాస్కరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వడ్డెర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన దేవళ్ళ భాస్కరరావు బుధవారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలసి ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర వెల్ఫేర్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ సంఘం డైరెక్టర్ గా మంచి పేరు తెచ్చుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దేవళ్ళ భాస్కరరావు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, జనసేన పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొణిదెల శ్రీను, మూలగిరి శ్రీనివాసులు, అయ్యప్ప, అడపా శీను తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో సినీనటి పాయల్ రాజ్ పుత్ సందడి

### లాట్ మొబైల్స్ నూతన స్టోర్ ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

ప్రముఖ సినీ నటి పాయల్ రాజ్ పుత్ బుధవారం ఒంగోలులో హల్ చల్ చేశారు. ఒంగోలులో నూతనంగా ఏర్పాటు చేసిన లాట్ మొబైల్స్ నూతన స్టోర్‌ను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్కీ గాల్లో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ , వాషింగ్ మెషిన్ , రిఫ్రిజిరేటర్, ఏసి, స్మార్ట్ టీవీ, స్మార్ట్ ఫోన్ గెలుచుకునే అవకాశం లాట్ మొబైల్స్ కస్టమర్ కి లభిస్తుందని తెలిపారు. మొబైల్ కొనుగోలుపై రూ. పదివేల విలువగల మొబైల్ ప్రొడక్షన్‌తో పాటుగా పది శాతం వరకు ఇంట్రెస్ట్ క్యాష్ బ్యాక్ , రూ. 6,999 విలువగల స్మార్ట్ కాలింగ్ వాచీ లేదా రూ.1,999 విలువగల ఈరి బర్డ్స్ కూడా ఉచితంగా ఇస్తున్నామని సంస్థ డైరెక్టర్ ఎం సుప్రజ తెలిపారు. జీరో డౌన్ పేమెంట్ ఫైనాన్స్ స్కిమ్స్, లాట్ మొబైల్ స్టోర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, ఒంగోలు కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు లాట్ మొబైల్స్ సంస్థ డైరెక్టర్ ఎం అఖిల్ పేర్కొన్నారు.

## ఘనంగా వలేటివారిపాలెం వ్యవసాయ సహకార సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం

### సహకార సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)

వ్యవసాయ సహకార సంఘాల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీటి బలోపేతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వలేటివారిపాలెం మండలంలో బుధవారం వ్యవసాయ సహకార సంఘం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. టొబాకో బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు, జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. పంట నిల్వ మరియు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ సహకార సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని, రైతులకు వ్యవసాయానికి సరిగ్గా రుణాలు కూడా ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వలేటివారిపాలెం పంచాయతీలో గత ఎన్నికల్లో తనను మంచి మెజారిటీతో దీవించారని గుర్తు చేసుకుంటూ, ప్రజలకు ఏ సమస్య ఉన్న తన వద్దకు రావచ్చునని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా, నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన గుత్తా మహేశ్వరరావు, , డైరెక్టర్లు చింతలపూడి నర్సింగరావు, నేతి నరసింహులకు ఆయన అభినందనలు తెలిపారు. వలేటివారిపాలెం మండలం ప్రైమరీ హెల్త్ సెంటర్లో మంచినీటి కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన టొబాకో బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు గారిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. తన తండ్రి, మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య గారి పేరుతో ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టడం ఆదర్శప్రాయమన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల ప్రయోజనాలను కాపాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు పార్టీ నాయకులు వలేటి నరసింహం వలేటి శ్రీధర్ నాయుడు, ఎంపీటీసీ వలేటి నరసింహం, కాకుమాని మాల్యాద్రి, గుత్తా కొండయ్య, పరిటాల భాస్కర్, కొంకా రమేష్, కాకుమాని హర్ష, గుత్తా తిరుపతయ్య, మన్నం మాధవరావు, వీరమాసు అంజయ్య, మీసాల మాల్యాద్రి, దాసరి తిరుపతి స్వామి, ఎస్కే ఖాజావలి, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, పోతురాజు సురేష్, వలేటి వెంకటరావు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## అక్టోబర్ 12న దశాబ్ద ఐక్యత-భవిష్యత్తు పోరాట సభ





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 17)

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అక్టోబర్ 12వ తేదీన దశాబ్ద ఐక్యత-భవిష్యత్తు పోరాట సభ విజయవాడ ఎంబికే విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని మద్దిపాడు మండల విద్యా శాఖకార్యాలయం నందు పోస్టర్ను సమగ్ర శిక్ష జేఏసీ ప్రధాన కార్యదర్శి యు .కళ్యాణి, జేఏసీ నాయకులు మండల నాయకులు వినయ్, శ్రీదేవి వెంకటరత్నం, కుమారి, వసంత లక్ష్మి, సృజన రాణి మద్దిపాడు మండల విద్యాశాఖ కార్యాలయానికి అంటించడం జరిగింది. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆగస్టు నెల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండల విద్యాశాఖ కార్యాలయం నందు విరామ సమయంలో నిరసన తెలియజేశారు.

## సమాచార శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టరేట్‌కు తరలింపు

### ఏ డి వెంకటరమణ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17)

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టరేట్ కు మార్చడం జరిగిందని సహాయ సంచాలకులు పి.వెంకట్రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంను జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని జె యల్ క్వాటర్స్ గ్రౌండ్ ఫ్లోర్ నెంబర్ బి నందు మార్చడం జరిగిందన్నారు. దీన్ని అందురు గమనించగలరని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళలందరూ తప్పని సరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్








**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17)**

అసంక్రమిత వ్యాధులు రాకుండా మహిళలు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశననరేంద్ర వర్మ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద 18 సంవత్సరాలు నిండిన మహిళలందరూ తప్పని సరిగా క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వైజాగ్ లో ప్రారంభిస్తు న్నారని ఆయన చెప్పారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఆశా వర్కర్లు,ఎ. ఎన్. ఎం.లు ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ పరీక్షల పై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని ఆయన చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు మందులు వాడుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు అవసరం ఉన్న లేకపోయినా కూడా క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్యులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డెంగ్యూ జ్వరాలు పై సర్వే చేపట్టాలని ఆయన చెప్పారు. డెంగ్యూ జ్వరాలు వచ్చిన వారు బ్లడ్ శాంపిల్స్ కొరకు ఎలాంటి నగదును చెల్లించిన అవసరం లేదని జిల్లా వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని అని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏరియా హాస్పిటల్ లో వార్డులను ఓపి విభాగాన్ని పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేసిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆయన చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం మహిళలు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని ఆయన చెప్పారు. మహిళలు క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకొని మొదట దశలోనే మందులు వాడుకొని తగ్గించుకోవచ్చు అని ఆయన చెప్పారు. వైద్య రంగంలో క్యాన్సర్ వ్యాధికి అనేక రకాల మందులు వచ్చాయని మహిళలు భయపడ నవసరం లేదని ఆయన చెప్పారు. మంచి ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో మెడికల్ మెడికల్ కాలేజి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ విశేష గౌరవం ఉంటుందని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడుగా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శిల్పకళ, వృత్తి పరమైన నైపుణ్యాలకు విశ్వకర్మ ఆరాధన ఎంతో ప్రేరణనిస్తుందన్నారు. సమాజంలోని వృత్తి నిపుణులు, శిల్పులు, కార్మికులు అందరికీ గౌరవప్రదమైన స్థానం కలిగించే విశిష్ట దినంగా ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా అభివృద్ధిలో కార్మికులు, శిల్పులు, వృత్తిదారుల పాత్ర అమోఘమని, వారి శ్రమ, కృషి, ప్రతిభతోనే సమాజం సుస్థిర అభివృద్ధి సాధిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్ జ్యోతి, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు ఏలూరి కోటేశ్వరరావు, పి ఎస్ బాబు, ఆదిమూలం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ప్రకాశం భవనంలోనూ విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ తో పాటు డీఆర్వో బి. చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో రక్తదాన అమృత మహోత్సవం




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)**

“రక్తదానం మహాదానం” అన్న మానవతా నినాదంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న “రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0” లో భాగంగా, కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ %-% “ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సమాజ సేవలోనూ ముందుంటారు. రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే పవిత్రమైన సేవ. ఇలాంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం మా కాలేజీకి గర్వకారణం.” అలాగే ఆయన కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రక్తదాన అమృత్ మహోత్సవాన్ని ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది సహకారంతో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించగలిగామని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ ప్రగతితో పాటు మానవతా విలువల్లోనూ ముందంజలో ఉండాలి. రక్తదాన శిబిరంలో ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం సమాజానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ డి విజయ్ కుమార్‌రెడ్డి, సిబ్బంది నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. ఎడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, అన్ని డిపార్ట్‌మెంట్ హెడ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదాన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నగరంలో రహదారులు జలమయం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒంగోలు నగరంలో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. నగరంలోని చర్చి సెంటర్, ఆర్టీసీ సెంటర్, కొత్త కూరగాయల మార్కెట్, కర్నూల్ రోడ్డు, భాగ్యనగర్, రిమ్స్ హాస్పటల్ ఎదురు, తోపాటు ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి రోడ్లపై నీరు పారుతుండటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.










# బాల్య వివాహం చట్ట ప్రకారం నేరం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

బాల్య వివాహం అనేది చట్ట ప్రకారం నేరమే గాక మానసిక శారీరక ఎదుగుదల లేకుండా ఉండటం వలన తల్లికి ప్రాణాపాయం జరగొచ్చు అని తండ్రికి ఆర్థికంగా ఎంతో భారంగా ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఏ భారతి వారి ఆదేశాల ప్రకారం వివిధ తరగతులకు చెందిన మత పెద్దలకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని ప్రసంగిస్తూ బాల్యవివాహాలు లేని దిశగా సమాజం ముందుకు పోవాలని ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల గురించి తమకు తెలిసిన సంబంధిత ప్రభుత్వ శాఖలకు తెలియజేసి వివాహం జరగకుండా చూడాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మండల స్థాయిలోని మరియు జిల్లాస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువనైల్ బోర్డు లీగల్ ఆఫీసర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరపున ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలు గురించి వివరాలు సేకరించి సంబంధిత వర్గాలకు అందజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ మతానికి సంబంధించిన పూజార్లు, క్రైస్తవ మతానికి సంబంధించిన పాస్టర్లు , ఇస్లాం మతాన్ని సంబంధించిన ముల్లాలు పాల్గొన్నారు.

## టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అంటూ సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు పై ప్రధానమంత్రికి వినతి - ఆపస్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17) సెప్టెంబర్ 1 2025వ తేదీన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు మేరకు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ ప్రమోషన్లు తీసుకోవాలన్నా , 2010 తర్వాత ప్రమోషన్లు తీసుకున్న వారందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని తీర్పు ఇవ్వడం జరిగిందని, దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అందుకుగాను అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్ (ఏపీ ఆర్ ఎస్ ఎం) నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సంబంధిత ఉపాధ్యాయ సంఘాల ద్వారా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చి వారి ద్వారా ప్రధానమంత్రి కి విన్నవించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నందు డిఆర్ఓ బి సిహెచ్ ఓబులేసుని కలిసి వినతిపత్రం ఇచ్చి 2010కి ముందు ఉపాధ్యాయ వృత్తిలో అపాయింట్ అయిన వారందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని అందుకుగాను ఏబిఆర్ఎస్ఎం (అఖిల భారతీయ జాతీయ ఉపాధ్యాయ మహా సంఘం) వినతి పత్రాన్ని ప్రధానమంత్రికి పంపాలని కోరారు. లేనిపక్షంలో 20 లక్షల మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకొని ఎన్‌సీటిఈ నిబంధనలను సవరించి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సీహెచ్ శ్రావణ కుమార్, జిల్లా అధ్యక్షులు కె మల్లికార్జునరావు, జిల్లా బాధ్యులు కె నరసింహం, హజీరా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం అమలులోకి రావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17) ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం అమలులోకి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారదర్శకత కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి దస్త్రాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. డ్వామా కార్యాలయంలో అత్యధికంగా దస్త్రాలు టేబుల్స్ పైనే ఉండడంపై ఆయన ప్రశ్నించారు. మరోసారి పునరావృతం కారాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కలెక్టర్ కు వచ్చే ప్రతి దస్త్రం ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానంలోనే రావాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాగితం దస్త్రాలు కనిపించరాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. పారిశుధ్యంపై అధిక ప్రాధాన్యతనివాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి మారిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నూతన భవనాన్ని పరిశీలించారు. సౌకర్యాలు, సిబ్బందికి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, జిల్లా ఆడిట్ కార్యాలయం, జిల్లా సహకార శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీ శాఖ, మత్స్య, అగ్ని మాపక, గృహ నిర్మాణ శాఖల కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఉప కలెక్టర్ లవన్న, తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం

మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు
కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..
“సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్” అంటున్న గిద్దలూరు మహిళలు
వేలాది మంది మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల
మహిళలకు ఆర్థిక స్వేచ్ఛనిచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం
డబుల్ ఇంజన్ సర్కార్ లో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు
చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే, తెలుగుదేశం మహిళలు
కూటమి శ్రేణుల సమక్షంలో ఘనంగా దేశ ప్రధాని జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 17) రాష్ట్రంలో మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల అమలు సూపర్ హిట్ కావటంతో గిద్దలూరు పట్టణంలో మహిళా మాతల్లులు సంబరాలు నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం నుండి విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపం వరకు వేలాదిమంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే, మహిళా కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అదే వేదిక పై దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి కూటమి నాయకులకు మహిళ కార్యకర్తలకు తినిపించి గిద్దలూరు నియోజకవర్గం తరఫున ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళా సాధికారతే లక్ష్యంగా పాలన సాగిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో మహిళా సంక్షేమం దిశగా దీపం -2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అందచేస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతీ విద్యార్థికి నగదును అందచేశామని, రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 20 వేలు అందచేస్తున్నామని, ఇప్పటికే తొలి విడతగా రూ. 7వేలు వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అదే విధంగా ఆగష్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం సూపర్ హిట్ అయ్యిందన్నారు.. ఆటో డ్రైవర్ల ఉపాధికి భరోసాగా దసరాకు వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ. 15 వేలు వారికి అందచేయనున్నట్లు తెలిపారు.. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలు జరిగిన వెంటనే మెగా డిఎస్సి నోటిఫికేషన్ ను వదిలి యువతకు మేలు చేసిన ప్రభుత్వమన్నారు.. ఇలా అన్ని వర్గాలకు మేలు చేసే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం, మంచి ప్రభుత్వమన్నారు.. గత పాలకులు అరాచకమే లక్ష్యంగా పాలనా సాగిస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్దే లక్ష్యముగా పాలన చేస్తున్నామన్నారు.. గత పాలకులు అన్న క్యాంటీన్ లు తొలగించి పేదల కడుపు కొడితే, చంద్రన్న ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ల ద్వారా పేదల ఆకలి తీరుస్తుందన్నారు... ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్థి పత్రాల పై నాటి సీఎం జగన్ రెడ్డి ఫోటో వేస్తే, నేడు ఆ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజలకు రాజముద్రతో తమ హక్కులు తమకు కల్పించిన ఘనత చంద్రబాబుదే నన్నారు.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయాన్నారు. పారిశ్రామికంగా,



యువతకు, ఉపాధి, విద్యా, వైద్యం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఇలా అన్నీ రంగాల్లో ముందడుగు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోనేని వెంకటేశ్వర్లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కొణతం రంగారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్,బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, రాష్ట్ర ఎడ్యుకేషన్ , వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనా చెన్నకేశవులు, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, పార్లమెంట్ మహిళా నేత నల్లబోతుల రమాదేవి, తురిమెల్ల సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీన, పట్టణ కౌన్సిలర్లు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తమిళనాడు బృందం ప్రకాశం జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పర్యటన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17) తమిళనాడు రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు చెందిన 33 మంది సభ్యుల బృందం మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ అమలు చేస్తున్న ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కార్యక్రమాలను ప్రకాశం జిల్లాలో పరిశీలించింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. పర్యటన ప్రధాన ఉద్దేశ్యం ఆరోగ్య మరియు పోషణ విభాగం ఆధ్వర్యంలో అమలవుతున్న న్యూట్రీ గార్డెన్లు, కిచెన్ గార్డెన్లు ద్వారా గ్రామీణ కుటుంబాల్లో పోషకాహార భద్రత కల్పన, ఆర్థిక స్థితి మెరుగుదలపై అవగాహన కలగడం. బృందం రెండు గ్రూపులుగా విడిపోయి కొత్తపట్నం మండలంలోని పలు గ్రామాలను సందర్శించింది. మొదటి బృందం, రంగాయపాలెం గ్రామంలో ఆరోగ్య ,పోషణ విభాగ కార్యక్రమాలను పరిశీలించింది. అనంతరం కాటా సురేంద్ర గారి ఏటీఎం, ఏ గ్రేడ్ వేరుశనగ మోడల్, నాగరాజు గారి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ,రామారావు గారి బయో రిసోర్స్ సెంటర్‌లో విత్తన గుళికలు, ఘన మరియు ద్రవ జీవామృత తయారీ ప్రదర్శనలు వీక్షించారు. తరువాత సూర్య మండలం మోడల్ ప్రాక్టికల్‌గా ఏర్పాటు చేశారు. రెండవ బృందం, ఈతముక్కల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ కార్యక్రమాలను పరిశీలించింది. వజ్జిరెడ్డిపాలెంలో శ్రీహరిరెడ్డి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, వేమా రాఘవరెడ్డి ఎనీ టైం మనీ మోడల్‌ను వీక్షించారు. కొత్తపట్నం గ్రామంలో మల్లేశ్వరి బయో రిసోర్స్ సెంటర్‌లో విత్తన గుళికలు, ఘన, ధ్రువ జీవామృత తయారీ ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం బృందం సభ్యులు సూర్య మండలం జమోడల్ను ప్రాక్టికల్‌గా వేశారు. పర్యటనలో భాగంగా ఆరోగ్య ,పోషణ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, రైతులు, హెల్త్ , న్యూట్రిషన్ ఫెలోస్, స్వయం సహాయక బృందాల మహిళలతో బృందం చర్చలు జరిపింది. పంటల ఎంపిక, మల్టీ-లేయర్ డిజైన్లు, ప్రకృతి వ్యవసాయ జీవ ఉత్ప్రేరకాల వినియోగం, కీటక-వ్యాధుల నియంత్రణపై అవగాహన పొందింది. ప్రత్యేకంగా రసాయనరహిత కూరగాయల ప్రాధాన్యం, న్యూట్రీ గార్డెన్లు గ్రామస్థాయిలో ఆహార, పోషక భద్రతకు దోహదం చేసే విధానంపై చర్చించారు. ఈ పర్యటనలో తమిళనాడు బృందంతో పాటు ఆర్‌వైఎస్‌ఎస్ స్టేట్ ఆఫీస్ నుండి హుమయూన్, కృష్ణారావు, దాదా పీర్, శ్రీలేఖ, జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, అంగన్వాడి మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# 19న ఛలో మెడికల్ కాలేజీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17) ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బుచ్చేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, మార్కాపురం సమన్వయకర్త గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మన అన్న రాంబాబు పిలుపు మేరకు డాక్టర్ వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి పేదలకు వైద్య విద్య అందుబాటులోకి రావడానికి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మించారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడానికి ప్రయత్నిస్తోంది. ఇది పేదల పిల్లలకు వైద్య విద్యపై తలుపులు మూసివేయడం, ప్రజలకు ఉచిత వైద్యం కత్తిరించడం, ప్రజలపై అదనపు ఆర్థిక భారాలు మోపడం వంటి దురాలోచన అన్నారు. ఈ విషయాలన్ని ఒటిపై నిరసన తెలియజేసేందుకు 19న కార్యక్రమం తలపెట్టినట్లు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ప్రైవేటీకరణ వల్ల: పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందలేరు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు తగ్గిపోతాయి. వైద్య రంగం వ్యాపారమై, పేదల హక్కులు తొలగిపోతాయి. ఈ అన్యాయాన్ని అడ్డుకోవడం కోసం మనం అందరం ఏకతాటిపైకి రావాలి. మన అన్న రాంబాబు గారి పిలుపు మేరకు, జిల్లా నాయకులు, పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని 19న నిర్వహించతలపెట్టిన ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మండల కన్వీనర్ చెంచిరెడ్డి, నాయకులు గుంటక చెన్నారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బాపన్‌రెడ్డి, కౌన్సిలర్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు సరిపడ యూరియాను రైతులకు పంపిణీ చేస్తాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17)**

రైతుల పెట్టిన పంటలకు సరిపడా యూరియాను వ్యవసాయ శాఖ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఏసిఎస్ కేంద్రాల 15 ద్వారా 186.590 మెట్రిక్ టన్నుల యూరియా ను1281 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 486 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 17)**

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అంతరాయం లేకుండా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చిందని కలెక్టర్ చెప్పారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎంతమంది రైతులు, ఎంత పంట సాగు చేశారో ఆరా తీశారు. మన జిల్లాలో గోదాముల సంఖ్య, వాటిలో నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం కొనుగోలు చేసిన పొగాకు నిల్వలపై సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. నిల్వ సామర్థ్యం లేకపోతే పొరుగు జిల్లాలకు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 7,788 మంది రైతుల నుంచి 12వేల మెట్రిక్ టన్నుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మరో 1,600 మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన పొగాకును ఆయా గోదాములలో భద్రపరచడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన పొగాకు కొరకు గోదాముల కొరత, నిల్వ సామర్థ్యంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు పొగాకు కొనుగోళ్లపై పర్యవేక్షణ ఉండాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఆర్డీవో పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, తదితరులు ఉన్నారు.

## మెగా డీఎస్సీలో సెలక్ట్ అయిన అభ్యర్థులను అమరావతి తరలించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

మెగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అమరావతి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. ఈ నెల 19వ తేదీన నిర్వహించే నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాల నుంచి వెళ్తున్న ఎంపికైన అభ్యర్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ బుధవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి సత్యనారాయణ, డీఈవో ఏ కిరణ్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ఎంపికైన 661 మంది అభ్యర్థులను, జోనల్ స్థాయిలో ఎంపికైన ప్రిన్సిపాల్స్, పీజీటీలు, టీజీటీలు 188 మందిని అమరావతి తరలించేందుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సిఎస్‌కు వివరించారు. ఒంగోలు నగరంలోని సెయింట్ జేవియర్ హై స్కూల్, ఆగ్జిలియం హై స్కూల్, మంగమూరు డొంకలో ఉన్న రామచంద్ర మిషన్, వెంగముక్కలపాలెంలో ఉన్న క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలకు అభ్యర్థులను ఈనెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా తరలించి 19వ తేదీ ఉదయం 9 గంటల వరకు వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీరికి అవసరమైన భోజనము, అల్పాహారం సమకూర్చి 19వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 38 బస్సులలో అమరావతి తరలిస్తామన్నారు. అభ్యర్థులకు వసతి కల్పిస్తున్న సమయంలో తాగునీరు, ఆహారము, పారిశుద్ధ్యము, విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ శిబిరాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేసేలా వైద్య అధికారులను ఆదేశించానని, భద్రత పరంగా అవసరమైన బందోబస్తు కూడా కల్పిస్తామని చెప్పారు. అభ్యర్థితో పాటు అమరావతి వచ్చే ఒక సహాయకునికి కూడా ఈ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్సులోనూ విద్యాశాఖ సిబ్బందితోపాటు ఒక పోలీసు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాగా, గర్భిణులు, బాలింతలను అమరావతికి తరలింపు నుంచి మినహాయింపు ఇవ్వాలని సిఎస్ స్పష్టం చేశారు.

## కందుకూరు ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో టిఆర్ఆర్ కళాశాల, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)**

కందుకూరు ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు బ్లడ్ పాకెట్స్ సంఖ్య పెంచే విధంగా కందుకూరు టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం సహకారంతో కందుకూరు ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ కళాశాలు వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిచందన మాట్లాడుతూ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పెద్ద సంఖ్యలో గైనిక్ ఆపరేషన్ లు జరుగుతుండగా బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి బ్లడ్ బ్యాంక్స్ కేంద్రాలకు వెళ్లకుండా కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి కమిటీ చైర్మన్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల అనుసారం కందుకూరు ప్రభుత్వాసుపత్రి నందు రక్త నిలువలు సంఖ్యా పెంచే విధంగా క్యాంపులు నిర్వహించడం జరుగుతుందిని అందులో భాగంగా టిఆర్ఆర్ కళాశాల, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలు వద్ద బ్లడ్ డొనేషన్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు ద్వారా మొత్తం 84 మంది రక్తదానం చేయడం జరిగింది. త్వరలో ఈ బ్లడ్ ప్యాకెట్స్ ను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని క్యాంప్ కీ సహకరించిన కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ విజయ్ శ్రీనివాసకి టిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం రవికుమార్‌కి, విద్యార్థులకు స్టాఫ్ కు ప్రతి ఒక్కరికి పేరుపేరునా డాక్టర్ హరిచందన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో కావలి డాక్టర్ విజయవాణి, కందుకూరు ఏరియా హాస్పిటల్ సిబ్బంది అరుణ సుజాత, రామారావు, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ అండ్‌బి జిల్లా అధికారికి ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 17)**

ఆర్ అండ్ బి జిల్లా అధికారి ఎస్ రవి నాయక్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా యర్రగొండపాలెం వచ్చారు. ఆయనను వర్క్ చార్జ్ ఎంప్లాయిమెంట్ ఎంప్లాయిమెంట్ నాయకులు టి.శ్రీనివాస రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు గణేష్ కుమార్, సహాయ కార్యనిర్వాహక ఇంజనీరు షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆర్ అండ్ బి ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం వెంకట సుబ్బయ్య, మార్కాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు, కార్యవర్గ సభ్యులు డుమావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు రూ.18,500 ఇవ్వాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనము 18వేల 500 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాల నాయకులు వై పుల్లమ్మ కోరారు. ఆయాల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుల్లమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆయాలుగా పనిచేస్తూ 6వేల రూపాయలు చెల్లించటం జరిగిందని పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలను, శుభ్రం చేస్తున్నామని ప్రభుత్వ కార్మికులకు గుర్తించి రూ.18 వేల 500 రూపాయలు ఇవ్వాలని కోరారు. వంద మంది విద్యార్థులకు ఒక్క ఆయాను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం కక్షపూరితంగా ఆయాలను తొలగించటం జరిగిందన్నారు. వారిని విధులు లోకి తీసుకోవాలని ఆయాలకు నెలకు కనీసం రెండు సెలవులను ఇవ్వాలని అన్నారు. గతంలో పెండింగులో ఉన్న వేతనాలను ఆయాలకు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే రాజకీయ వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, ఆయా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పుల్లమ్మ, ఏ రమణమ్మ పాలపర్తి సుజాత, కే మనోరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మిని పరామర్శించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 17)**

మండలంలోని కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన జి బాలాజీ బాపట్ల జిల్లా, చిన్నగంజాంకు చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధంపెట్టుకొని హైదరాబాదులో సహజీవనం చేస్తు ఎలాగైనా తన భార్యను చంపేందుకు కుట్ర పన్ని భార్య భాగ్యలక్ష్మి కూలి పని చేసి తిరిగి ఇంటికి వస్తున్న ఆమె రాకను గమనించి ఆమె ఇంటికి రాగానే రెండు చేతులను రెండు పందిరి గుంజలకు కట్టేసి తన ఇష్టానుసారంగా కొట్టి తీవ్ర గాయాలపాలు చేస్తున్న వైనాన్ని గమనించిన స్థానికులు భర్త పైశాచికత్వాన్ని భరించలేక సోషల్ మీడియా ముందు ఉంచడం జరిగింది. దీంతో పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంబంధిత సంఘటన స్థలానికి చేరుకొని పరామర్శించి గాయాల పాలైన భాగ్యలక్ష్మి మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి బాధితురాలితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. నీకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఆమెను ఘోరంగా చిత్రహింసలకు గురిచేసి పరారీలో ఉన్న ఆమె భర్త బాలాజీని పట్టుకొని చట్టం ముందు దోషిగా నిలబెట్టాలని, ఆమెకు, ఆమె పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఆమెకు అన్ని విధాల భర్త నుండి రక్షణ కల్పించాలని పై అధికారులతో వెంటనే మాట్లాడి ఆమెకు తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆమెకు కొంత ఆర్థిక సహాయం చేసి ఓదార్చి, భరోసా కల్పించారు. ముందుగా ఆమెతో మాట్లాడి సంఘటన జరిగినపూర్వ పరాలన్నింటిని అడిగి తెలుసుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

### రూ. 16.14 లక్షల విలువైన చెక్కులు అందజేత

### 30 మంది పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన కూటమి ప్రభుత్వం

### వైద్య సహాయం పేదలందరికీ అందుబాటు లోకి తెస్తాం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరంలాంటిదని, ఆపత్కాలంలో వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన 30 మంది లబ్ధిదారులకు రూ. 16.14 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక ఆపద్బాంధవుడిలా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, వైద్య సహాయం అవసరమైన ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో



దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన కొనియాడారు. పేదల ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా మరిన్ని చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు.

**లబ్ధిదారుల వివరములు..**

వలేటివారిపాలెం మండలం ఎనిమిది మంది లబ్ధిదారులకు 3.89 లక్షలు, లింగసముద్రం మండలంలో ముగ్గురు లబ్ధిదారులు 1.94 లక్షలు, ఉలవపాడు మండలం ఇద్దరు లబ్ధిదారులకు 0.70 లక్షలు, కందుకూరు పట్టణంలో ముగ్గురు లబ్ధిదారులకు 2.05 లక్షలు, కందుకూరు మండలంలో ఆరుగురు లబ్ధిదారులకు 2.47 లక్షలు, గుడ్లూరు మండలంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు 5.05 లక్షలు అందజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, యువ నాయకులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో రాష్ట్ర పోషణ మాసం





(షణ్ముఖ వెలుగు, కురిచేడు, సెప్టెంబర్ 17)

కురిచేడు మండలం స్థానిక నుసుంబజార్ అంగన్వాడీ సెంటర్ నందు సీడీపీఓ పరిమళ ఆధ్వర్యంలో 8వ రాష్ట్ర పోషణ మాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పరిమళ మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వల్ల పెద్దలలో పిల్లల్లో ఎన్నోరకాల దీర్ఘకాల వ్యాధులు రావని, ఉబకాయం వంటి లక్షణాలు పిల్లలలో ధరిచేరవాని, వివరించారు. ప్రతిరోజు మనంతీసుకునే ఆహారంలో సమతులనా ఆహారం ఉండేలాగ చూసుకోవాలని, ఆకుకూరలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభించే ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరించారు. ఇంటి గృహిణి ఆరోగ్యం పట్ల భర్తల భాగస్వామ్యం ఈవెంట్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు భర్తలకు తెలియపరచాలి అని వివరించారు. మునగాకు పొడిని ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవాలని గర్భిణీస్త్రీ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కె శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ విశ్వకర్మ జయంతిని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలు, దుకాణాలు, ఇంజినీరింగ్ రంగం, ఆర్కిటెక్చర్ రంగం వాళ్ళు మాత్రమే కాకుండా వివిధ రకాల చేతివృత్తుల వారు, హస్తకళాకారులు, మెకానికులు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు కూడా జరుపుకుంటారని ఆయన వివరించారు. మన నిత్య జీవితంలో ఉపయోగించే ప్రతి వస్తువు వెనుక ఒక శిల్పి, ఒక వృత్తి నిపుణుడి కృషి దాగి ఉంటుందని, సమాజంలో పలు రకాల వృత్తుల వారు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. శారీరక శ్రమకు, చేతి పనికి విలువ ఇవ్వడం ఎంత అవసరమో విశ్వకర్మ జయంతి మనకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వృత్తిని, శ్రమను గౌరవించుకోవాలని సూచించారు. ఈ ఆధునిక యుగంలో ఆయన సిద్ధాంతాలు, సృజనాత్మకత, కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యాన్ని అలవరచుకుంటే ఎంత కష్టమైన పనినైనా తేలికగా సాధించవచ్చని తెలియజేస్తూ, విశ్వకర్మ అందరికీ ఆదర్శప్రాయుడని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఎఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయం మేరకు పదవులు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 17)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన త్రిపురాంతకం మండల అనుబంధ కమిటీలు , మండల కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ప్రతిపాదించిన పేర్లను పార్టీ కార్యాలయానికి పంపిస్తామని పార్టీ నిర్ణయం మేరకు పార్టీ పదవులను ప్రకటిస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

మండలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. బీజేపీ ఆఫీసు నుంచి పెద్ద బస్టాండ్ సర్కిల్ వరకు 100 మందితో భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రారంభించిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ దేశ వ్యాప్తంగా స్త్రీ శక్తి సాధనకు పునాది వేస్తోంది. అదే విధంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో లక్షలాది ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. అలాగే మోడీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పేద ప్రజలకు అందిన న్యాయం, లబ్ధులను వివరిస్తూ, ప్రజలందరిలోనూ ఆయనపై ఉన్న అపారమైన ప్రేమను హృదయపూర్వకంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, జిల్లా ముస్లిం మైనార్టీ కో-కన్వీనర్ ఎస్.బి. భాష, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పువ్వాడ నారాయణ, నూతక్కి నాగేశ్వరరావు, కిరణ్, ముస్లిం మైనార్టీ యూత్ లీడర్లు ఎస్కే రఫీ, మెహబూబ్ భాష, చిట్టెం శెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం అక్కడి వాతావరణం ఉత్సాహంగా మారింది. అందరూ కలిసి మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న 33 ఎస్సీ కుటుంబాలు

### మాలకొండరాయునిపాలెం పంచాయతీలో వైసీపీకి భారీ షాక్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనతో పాటు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రజలు పెద్ద ఎత్తున టీడీపీ పార్టీలో చేరుతున్నారు. లింగసముద్రం మండలం మాలకొండరాయునిపాలెం పంచాయతీ పరిధిలోని ముక్తేశ్వరం ఎస్సీ (మాదిగ) కాలనీలోని 33 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలనీలో గత వైసీపీ పాలనలో అభివృద్ధి పేరుతో వాగ్దానాలు చేసినా ఒక్కటీ నెరవేర్చలేదని . స్మశానానికి దారి, సిసి రోడ్లు, డ్రైనేజీలు, స్మశానంలో బోరు వంటి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు... కాలనీ వాసుల అందరి సహకారంతో ఈ సమస్యలన్నీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి తెలుగుదేశం పార్టీ బలోపేతాని కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా గౌడపేరు రత్నం, బాలయ్య, కొండయ్య, ఏసోబు, కోటేశు, డొక్కా ఆదాము, ఆనందరావు, ఎమినేష్, నిర్మల, సునీత, శ్రావణి తదితర కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రజలు, పార్టీ నాయకులు ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండలం టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, మాలకొండరాయునిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మాధవరపు వెంకట్రావు, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, పొంకం బ్రహ్మయ్య, మాధవరపు రమణయ్య, చేబ్రోలు మాలకొండయ్య, నరాల బాలకృష్ణ, కొల్లిబోయిన మనోజ్, నల్లగట్ల నరసింహం తదితరులు పాల్గొన్నారు.







# దళితులు గురించి మాట్లాడే అర్హత జగన్ కే లేదు....పిన్నెల్లికి ఎక్కడిది

### ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 17)

నిన్న నరసరావుపేటలో వైసీపీ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశంలో వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరుగుతుంది అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఆరు, ఏడు వార్డులలో ఎస్సీ జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతం. వారికి కేటాయించవలసిన స్థలాలను నియోజకవర్గంలో ఉన్న మీ అనుచరులకు కేటాయించి, ఎస్సీలకు ఊరు చివర ఉన్న డంపింగ్ యార్డ్ లలో స్థలాల కేటాయించి దళితులను దారుణంగా అవమానించిన మీరా ఎస్సీల గురించి మాట్లాడేది,ఏ రోజైనా వైసిపి పార్టీలో ఉన్న దళిత నాయకులను ఒక్కరోజైనా పక్కన కూర్చోబెట్టి ప్రెస్ మీట్ ఇచ్చారా.

మా నాయకులు ప్రస్తుత మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి దళితులకు అత్యున్నతమైన గౌరవం ఇస్తూ ప్రతి విషయంలో కూడా దళితులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించిన సందర్భాలు, ప్రతి ప్రెస్ మీట్ లో కూడా ఒక దళిత నాయకుడు ప్రక్కన ఉండటం నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు.. పల్నాడు జిల్లాలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలతో పాటు,పార్లమెంటు సభ్యులుతో పాటు రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులందరూ కూడా దళితులకు పెద్దపీట వేస్తారని ప్రత్యక్షంగా నేనే ఒక ఉదాహరణ. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేయడంతోపాటు, దళితుడైన డాక్టర్ సుధాకర్, కరుణాకర్, దళిత మహిళలపై దారుణంగా హత్యలు ,అత్యాచారాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ఇప్పుడు దళితుల గురించి మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని ఎద్దేవా చేసారు. అంతేకాకుండా అంబేద్కర్ పేరు మీద ఉన్నటువంటి విదేశీ విద్యా పథకాన్ని రద్దుచేసి జగన్ పేరు పెట్టి "నాలెడ్జి ఆఫ్ ఐకాన్ "గా ఉన్నటువంటి అంబేద్కర్ ని అవమానించడం యావత్ భారతదేశాన్ని అవమానించడం కాదా అని ప్రశ్నించారు .కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు ఎస్సీలు ఆర్థికంగా ,సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి సుమారుగా 20 వేలకోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు కి మాత్రమే దక్కుతుంది చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో ఉన్నటువంటి దళిత నాయకులు అందరికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను దళితులు అభివృద్ధి చెందాలన్నా, దళితులు గౌరవించబడాలన్న ఒక్క తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు, లోకేష్ తోనే సాధ్యం అని అన్నారు.

## శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

శ్రీ హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో కర్నూల్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌లో బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం నందు గోరంట్ల రవికుమార్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు డివిఎన్ విజయ్ కుమార్, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ,ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, శ్రీ హర్షిణి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ వర్షవర్ధన్‌రాజుకు శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 17)

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం రాత్రి ఎస్పీ కార్యాలయం నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు నగర మేయర్ గంగాడ సుజాత, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, తదితర టిడిపి నాయకులు ఉన్నారు.

## నూతన బస్సు షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 17)

వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని నరసరావుపేట రోడ్డు ఎన్ఎస్పి కాల్వకట్ట వద్ద శివశక్తి లీలా, అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన బస్సు షెల్టర్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ రాయపాటి శైలజ, శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ, ప్రజలకు శివశక్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రజల ప్రయోజనార్థం శివశక్తి ద్వారా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయడం చేయటం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

రాజు కరాటే సెంటర్ నందు కరాటే మాస్టర్ చిన్న రాజు ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అక్క ,తమ్ముడు తగరపు సుహానా, తగరపు రోహన్ ఇద్దరూ బ్రౌన్ ఫోర్ బెల్ట్‌లు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ మాట్లాడుతూ కరాటే శారీరక ధారుడ్యానికి, ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా రాజు మాస్టర్ వద్ద కరాటేలో శిక్షణ పొంది అనేక టోర్నమెంట్లలో మెడల్స్ సాధించి నేడు బ్రౌన్ బెల్ట్ లు సాధించి ఉద్యోగ బదిలీ పై (తండ్రి) వెళుతున్నందున లిటిల్ కరాటే ఛాంపియన్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చినరాజు, పిఎంపి డాక్టర్ భరత్ చంద్ర, కరాటే ఇన్‌స్ట్రక్టర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 17)

పొన్నలూరులో బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డిపిఓ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించడం జరగాలని ఇంటి మహిళలకు క్లాస్ మిత్రులకు తెలిపారు. అనంతరం పొన్నలూరులో ఉప్పలదిన్నె రోడ్డు బజారులో బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ లో ప్రతి ఇంటికి తిరిగి చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ దగ్గర సేకరించిన తడి చెత్తను ఎలా కంపోస్ట్ చేస్తారో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, నేటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

స్వచ్ఛత హి సేవా 2025 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్లో డబ్ల్యూఎస్ఈఎస్, షగ్ గ్రూపులువారితో మీటింగ్ ఏర్పాటు చేసి స్వచ్ఛత హి సేవా 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. తేది: 17వ తేదీ నుంచి తేది: 02.10.2025 వరకు ప్రతి రోజు రోజు వారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఉన్న క్లీన్లైనెస్ టార్గెట్ యూనిట్స్ ప్రాంతాలను గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రము చేయించడం, ఆదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్స్, 3వ శనివారం శాస ప్రోగ్రామ్ లో భాగంగా 4 వేల మొక్కలు నాటే ప్రోగ్రామ్, ప్రజలలో ప్లాస్టిక్ అవేర్నెస్ కల్పించారు. తేది: 25.09.2025న ఏక్ డిన్ ఏక్ ఘంటా ఏక్ సత్ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు అధికారులతో భారీ కార్యక్రమం నిర్వహించారు. 29.09.2025న వేస్ట్ ఆర్ట్ కార్యక్రమాన్ని, 01.10.2025న స్వచ్ఛత హి సేవ 2025 అవార్డ్స్ కార్యక్రమం, 2.10.2025న గాంధీ జయంతి కార్యక్రమంతో ఈ స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమం ముగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేన్ కమీషనర్ కె వేంకటేశ్వరరావు, మెప్మా పిడి, అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్వైసర్, శానిటరీ ఇన్స్పెక్టర్స్, సచివాలయం సిబ్బంది, మెప్మా ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.





# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత బహుజన ప్రజా సంఘాలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 17)



మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా ఈనెల 20 తారీఖున మూడో శనివారం జరిగే స్వచ్ఛభారత్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖ అధికారులతో పనుల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు బుధవారం మాచర్ల పట్టణానికి వచ్చిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు మాచర్ల పట్టణంలోని కెసిపి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో సెప్టెంబర్ 20వ తారీకు జరిగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి మాట్లాడేందుకు వేదిక పైకి దళిత ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానించాలని ఎన్డీఏ ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పై మాట్లాడటానికి అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి పల్నాడు జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వట్టపు మరియదాసు, దళిత మహిళ కడియం శారమ్మ, టిడిపి ఎస్టి నాయకులు రమావత్ హరినాయక్, రమావత్ పంక్తి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వైసీపీ కార్యకర్తలను అక్రమకేసులతో వేదిస్తున్నారు

**వేధింపు రాజకీయలతో మాచర్ల నియోజకవర్గంలో**

**570 కు పైగా కుటుంబాలు వలస వెళ్లాయి**

**అక్రమ కేసులకు భయపడేది లేదు**

**మాచర్ల అక్రమ కేసుల పై త్వరలో జిల్లా ఎస్పీని కలిసి వివరిస్తాం**

**వరికపూడిశల అనుమతులు వైసీపీ హయాంలోనే వచ్చాయి**

**బ్రహ్మారెడ్డి వేధింపులు రాజకీయలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి పై ద్రుష్టి పెట్టు**

**మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,**

**పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణరెడ్డి**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 17)

అక్రమ కేసులకు భయపడేది లేదని మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గం లో జూలకంటి బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యేగా అయ్యాక వైసిపి కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ప్రజలు అవకాశం కల్పించినప్పుడు మంచి చేయాలి గాని, వేధింపు రాజకీయాలు కక్షపూరిత రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధింపులు తాళలేక 570 పైచిలుకు కుటుంబాలు వలసలు వెళ్లారని, ఆరు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశారని అన్నారు. పీడీ యాక్ట్ కేసుల్లో అప్పటి కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు సహకరించారన్నారు. వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సంవత్సరనర కాలంలో ఎమ్మెల్యేగా జూలకంటి నియోజకవర్గంకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యేగా నేనేం అభివృద్ధి చేశానో, ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వరికపొడిసెల ప్రాజెక్టుకు అనుమతులు వైసిపి హయాంలో వచ్చినవేనని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి ఇప్పుడేదో మేమే అన్ని చేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రేపు రాబోయే బడ్జెట్లో వరికపూడిశలకు 3807 కోట్లు కేటాయించి పనులు మొదలు పెట్టేలా ఎమ్మెల్యే జూలకంటి చూడాలన్నారు. త్వరలో పల్నాడు జిల్లా ఎస్పీని కలిసి మాచర్లలో జరుగుతున్న అక్రమ కేసులు వేధింపులపై వివరించనున్నట్లు పేర్కొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 17)

స్థానిక కందుకూరు కోవూరు రోడ్డులోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి విచ్చేశారు. అలాగే ప్రముఖ ఆర్థోపెడి క్ డాక్టర్ చంద్రశేఖర్, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ రాజేష్ గారు మరియు డెంటల్ స్పెషలిస్ట్ కరుణ, తిరుమల, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ సుల్తాన్ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు, పంటి పరీక్షలు మరియు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, నారాయణ ఎన్ స్పైరా హెచ్ ఆర్ మస్తాన్ వారి బృందం, ప్రిన్సిపల్ ఎస్ కే యం సుభాని, ఏవో కల్పన డీన్ అన్వేష్ ,ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ ఆశా క్రాంతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో రక్తదాన అమృత మహోత్సవ్ 2.0





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

స్థానిక ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన మహోత్సవ్ 2.0 కార్యక్రమం నవ్య బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హర్ష ప్రీతం హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వైద్య రంగంలో పరిశోధన మూలంగా ఎన్నో ఆధునిక మార్పులు వచ్చినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం ఇంకా వైద్యులు కనుగొనాల్సి ఉందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడటానికి ఉన్న ఏకైక మార్గం రక్తదానం ఒక్కటే మార్గమన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్ష ప్రీతం మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏమీ ఆశించకుండా చేసే చిన్నదానమే ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మందిని కాపాడుతుంది రక్తదానము చేయటం వల్ల అని పేర్కొన్నారు. సామాజిక సేవలు సంతృప్తి ఉంటుందని, పరోపకారం చేయాలన్న భావన కలుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిన మనిషి సహతగా తయారు చేయలేని పదార్థాలలో ఒకటి రక్తం అని, రక్తదానం జీవనధానమని, రక్తదానం చేయటం వల్ల ఒక వ్యక్తికి సాయపడ్డామన్న భావన కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్రబాబు, పి నీలిమ, పి రవితేజ, ఎస్ కె నిరోష, అధ్యాపకులు ఆ జోసెఫ్, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది, నవ్య బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టంబర్ 17)

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం నుండి 2.10.2025 వరకు నిర్వహించబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉ మాదేవి అన్నారు. ఆమె ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త కుప్పలు, రోడ్ల ప్రక్కనగల చెత్త దెబ్బలను వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్రను సాధించే దిశలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంభంపాడు, తదితర గ్రామాలలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతా హి సేవ స్లొగన్స్ పలికించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలకోటేశ్వరరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయులు నాగ బసవయ్య, ఉపాధ్యాయులు ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

# సుద్ధపూస శ్రీరంగ నీతులు ఆపు పిన్నెల్లి నీచ రాజకీయాలు చేస్తే అడుగు పెట్టనివ్వం



## ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 17)**

హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, దాడులకు తెగబడి సుద్ధపూస శ్రీరంగ నీతులు వల్లెవేయడం ఆపు పిన్నెల్లి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కెసిపి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో వేల మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలపై అక్రమ కేసులు బనాయించి, భౌతిక దాడులకు తెగబడి హత్య రాజకీయాలకు తెర తీసిన సంగతి మరిచావా పిన్నెల్లి అని ప్రశ్నించారు. 15 నెలల కూటమి ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం ఒక ప్రశాంత వాతావరణంలో ప్రజా జీవనం కొనసాగుతోందని, తెలంగాణలో తల దాచుకొని పిన్నెల్లి సోదరులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని జూలకంటి ఆరోపించారు. దమ్ము, ధైర్యం ఉంటే మాచర్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. దశాబ్దాల కల వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణంపై బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను నిలువున మోసం చేశారని పేర్కొన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం తన జీవితాశయం అని, ప్రాజెక్టు నిర్మించుకుంటే రాజకీయాలు మానుకుంటానని తేల్చి చెప్పారు.

**మాచర్లకు పట్టిన శని ఉంగరాల సోదరులు :** మాచర్ల నియోజకవర్గానికి పట్టిన శని ఉంగరాల సోదరులుగా పేరొందిన పిన్నెల్లి సోదరుల అని ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధిని మరిచి, మీ సొంత అభివృద్ధిని ఏ విధంగా పెంచుకున్నారో ప్రజలకు బాగా తెలుసు అని ఆయన వివరించారు. అధికారులు, సీసీ కెమెరాలు సాక్షిగా ఈవీఎం ను ధ్వంసం చేస్తే.. పోలీసులు కేసులు పెడితే., అవి అక్రమ కేసులు ఎందుకవుతాయని ప్రశ్నించారు. సంయమనం పాటిస్తూ.. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి పనులతో ముందుకు వెళుతుంటే. అవి చూసి ఓర్వలేక నియోజకవర్గంలో అలజడు సృష్టించాలని రామకృష్ణారెడ్డి చూస్తున్నారని చెప్పుకొచ్చారు.

**నీచ రాజకీయాలు చేస్తే అడుగుపెట్టనివ్వం :** ప్రజలను తప్పుదోవ పట్టించేలా నీచ రాజకీయాలకు పాల్పడితే పిన్నెల్లి సోదరులను నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన 15 నెలల్లో వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని. 15 సంవత్సరాల మీ హయాంలో నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మీరు సాగించిన రాక్షస క్రీడకు లెంపలేసుకొని, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి రాజకీయ సన్యాసం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్, మున్సిపల్ చైర్మన్ మదార్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామాంజీరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ ఘటన పై సోషల్ మీడియాలో వ్యాప్తిస్తున్న తప్పుడు ప్రచారం

## సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు

## వాస్తవాలను తెలియజేసిన పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)**

మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద జరిగిన ఒక సంఘటనపై సామాజిక మాధ్యమాల్లో అవాస్తవ ,నిరాధారమైన సమాచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. సామాజిక మాధ్యమాల్లో గాంధీ పార్కులో గంజాయి సేవించి యువకులు బీభత్సం సృష్టించారనే ప్రచారం జరుగుతుండగా, ఇది పూర్తిగా అసత్యం, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం మాత్రమే అని పోలీసులు స్పష్టం చేశారు. షేక్ మహబూబ్ సుభాని అనే వ్యక్తి తన తండ్రి బాబుతో కలిసి మద్యం సేవించి పార్క్‌లో కూర్చుని ఉన్నాడు. ఆ సమయంలో నాగరాజు అనే వ్యక్తి అక్కడికి వచ్చి వారిద్దరితో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో మాటామాటా పెరిగి, ఆగ్రహంతో మహబూబ్ సుభాని, నాగరాజుతో ఘర్షణకు దిగాడు. సమాచారం అందుకున్న వెంటనే మార్కాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని, చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరిగింది. ఈ ఘర్షణ వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందని, ఎలాంటి గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం జరగలేదని విచారణలో స్పష్టమైంది.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు.

# భాగ్యలక్ష్మిని పరామర్శించిన ఏపీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 17)**

మండలంలోని కలు జువ్వలపాడు, ఎస్సీ పాలెంలో నివసిస్తున్న జి బాలాజీ పరాయి స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం గడుపుతున్న జి బాలాజీ పూటుగా మద్యం సేవించి తన భార్య భాగ్యలక్ష్మి తో లేని పో ని గొడవలు పెట్టుకుని ఒక పథకం ప్రకారం ఆమెను అడ్డు తొలగించేందుకు గత రాత్రి పందిరి గుంజలకు రెండు చేతులు కట్టేసి బెల్టుతో చితకబాదటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఏపీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాలు రమాదేవి మరికొందరు మహిళలతో కలిసి మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతున్న జి భాగ్యలక్ష్మి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భర్త బాలాజీ భార్య ఉండి కూడా పరాయి స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుని తల్లిని పిల్లలను వదిలేసి పట్టించుకోకపోగా పైగా ఆమెను శారీరకంగా మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్నట్టు వారు తీవ్రంగా ఖండించారు.



ముద్దాయిని వెంటనే పట్టుకొని అతనికి తగిన శిక్ష విధించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అంతేగాక ఆమె నలుగురి పిల్లలను ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. అలా జరగని ఎడల జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు రాళ్ల రాజేశ్వరి, మార్కాపురం పట్టణ నాయకురాలు దరిశి శారద, దగ్గుపాటి భూలక్ష్మి, పందిటి దేవమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం సహాయక కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాల పంపిణీ పై చర్చ

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 17)**

మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండల విజిలెన్స్ కమిటీ మీటింగ్ నిర్వహించడమైనది. ఈ మీటింగ్ నందు పౌర సరఫరాల శాఖకు సంబంధించి నిత్యావసర వస్తువుల పంపిణీ గురించి, అంగన్వాడీ కేంద్రాల యందు ఎండీఎం వస్తువుల పంపిణీ , మధ్యాహ్న భోజన పథకం గురించి చర్చించడం జరిగింది. ప్రభుత్వం వారు అందించే పథకాలు ప్రజలకు చేరువవుతున్న పరిస్థితుల గురించి చర్చించడం జరిగినది. 65o సం దాటిన వారికి ఇంటి వద్దకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగుతున్న విధానము గూర్చి చర్చించడం జరిగినది. ప్రతి 3 నెలలకొకసారి మండల విజిలెన్స్ కమిటీ తప్పనిసరిగా సమావేశం కావలెనని తెలియజేశారు. సదరు కార్యక్రమమునకు చైర్మన్ గా హనుమంతునిపాడు మండల తహసీల్దార్ వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమము నందు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ గారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ రసూల్, హనుమంతునిపాడు మండల ఎంపీటీసీ, ఏఎస్‌డబ్ల్యూవో రేషన్ షాపుల డీలర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పాత్రికేయులు పాల్గొన్నారు.




# కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి రవి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 17)**

వినుకొండ నియోజకవర్గం ఈపూరు గ్రామంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న కోల్డ్ స్టోరేజీకి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు బుధవారం శంకుస్థాపన చేశారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను నిల్వచేసుకునేందుకు ఉపయోగపడే కోల్డ్ స్టోరేజీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ విడములపాటి హనుమయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మహిళా కమిషన్ చైర్మన్ శైలజ శిబిరంలో బీపీ చెక్ చేయించుకున్న మంత్రి గొట్టిపాటి







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 17)**

వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణమండపంలో నిర్వహించిన స్త్రీ శక్తి, సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శ్రీ రాయపాటి శైలజ ప్రారంభించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శిబిరంలో బిపి చెక్ చేయించుకున్నారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు 70 కి పైగా వైద్య పరీక్షలను మహిళలకు ఈ శిబిరం ద్వారా అందించారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేయించిన జీవి దంపతులకు మహిళల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభకు హాజరైన 15 మంది గర్భవతులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయు, లీలావతి దంపతులు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేఖ పూజలు నిర్వహించిన ఆకుపాటి

## వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)**

చిత్తూరు జిల్లా చౌడేపల్లి పల్లి మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం బోయకొండ గంగమ్మ తల్లీ దేవస్థానం నందు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందజేశారు.

# ఆరోగ్యకరమైన శిశువే ఆరోగ్యవంతమైన దేశానికి పునాది సిడిపిఓ సరోజిని



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)**

ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో శిశు , చిన్న పిల్లల పోషకాహారం అత్యంత కీలకమని సిడిపిఓ సరోజిని పేర్కొన్నారు.బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణంలోని పాతూరు అంగన్వాడీ కేంద్రం నందు శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించడం, ఆ తరువాత పోషకాహారంతో కూడిన అనుబంధ ఆహారం ప్రారంభించడం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తుందని వారు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో తల్లిదండ్రులకు, సంరక్షకులకు శిశు, చిన్నపిల్లల కోసం అనుసరించాల్సిన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, సకాలంలో టీకాలు, మరియు రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ముఖ్యంగా పప్పులు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు, పాలు వంటి పదార్థాలను పిల్లల ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచించారు.పిల్లలకు ప్యాకెట్ ఫుడ్, జంక్ ఫుడ్, ఎక్కువ చక్కెర ఉన్న పదార్థాల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా జిల్లాగా పేరు పెట్టాలి





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 17)**

మహాకవి,నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, పద్మశ్రీ గుర్రం జాషువా పేరు ను పలనాడు జిల్లాకు పెట్టవలసిందిగా జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సొసైటీ అధ్యక్షులు, ఉత్తమ సేవ కళా రత్న ,సేవా సామ్రాట్ అవార్డు గ్రహీత, డాక్టర్ మందా వెంకట్రావు, వారి సంస్థ సభ్యులు రాష్ట్రంలోని సరిహద్దులను జిల్లా పేర్లను మారుస్తున్న క్రమంలో పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టడం సముచితమని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుని కలిసి వినతి పత్రం అందించారు. అదేవిధంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ కొత్తపల్లి జవహర్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ ప్రతిపాదనను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పంపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ జవహర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జి వి ఆంజనేయులు ప్రజల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని, వినతి పత్రాన్ని వారికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి సేవా సంస్థ సభ్యులతో పాటు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ రాష్ట్ర నాయకులు వట్టెపు మరియదాసు పాల్గొన్నారు.

# ఎస్టీవీ రియాజ్ తల్లిని పరామర్శించిన ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 17)**

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ ఎస్టీవి రిపోర్టర్ రియాజ్ తల్లి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో 10 రోజుల పాటు చికిత్స పొంది ప్రస్తుతం యర్రగొండపాలెంలో కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆమెను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com